TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440

RNI: TELTEL12349


మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : సంచిక : 50 12- 5 - 2024 ఆదివారం పేజీలు : 6 వెల.4/-



## పెన్షన్ కానుక కాదు.. హక్కు

- సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీని అమలు చేయరా?
- ఏపీ, తెలంగాణ తెలుగు అకాడమీలపై హైకోర్టు ఆగ్రహం
- బకాయిలన్నీ 30 రోజుల్లోగా చెల్లించాలని ఆదేశం
- తదుపరి విచారణ జూన్ 27కు వాయిదా

హైదరాబాద్, మే 11

చట్టప్రకారం ఉద్యోగం చేసి రిటైర్డ్ అయ్యాక పెన్షన్ కోసం కోర్టుల చుట్టూ తిరిగే దుస్థితిని తెలుగు అకాడమీ కల్పించిందని హైకోర్టు తీవ్రగా ఆక్షేపించింది. పదవీ విరమణ బకాయిలు చెల్లిస్తామని సాక్షాత్తు సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చి కూడా అమలు చేయలేదని తప్పుపట్టింది. పెన్షన్ అంటే ప్రభుత్వం ఇచ్చే కానుక కాదని, అది రిటైర్డు ఉద్యోగుల హకని స్పష్టం చేసింది. రాష్ట్ర విభజన తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులకు పింఛనుతోపాటు పదవీ విరమణ ప్రయోజనాలను చెల్లించాల్సిందేనని తెలంగాణ, ఏపీ రాష్ట్రాల తెలుగు అకాడమీలను ఆదేశించింది. రెండు రాష్ట్రాలకు కేటాయించిన ఉద్యోగుల సర్వీసు రికార్డులను 15 రోజుల్లో పరస్పరం అందజేసుకోవాలని, ఆ తర్వాత పెన్షన్‌ను లెకించి మిగిలిన బకాయిలను 2 వారాల్లోగా చెల్లించాలని తేల్చిచెప్పింది.

జీవిత చరమాంకంలో ఉన్న పెన్షనర్లు 6% వడ్డీ పొందేందుకు అర్హులని పేరొంటూ.. పెన్షన్, ఇతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపులపై రెండు రాష్ట్రాలు నివేదిక సమర్పించాలని నోటీసులు జారీ చేసింది. ఆ నివేదికల పరిశీలన నిమిత్తం తదుపరి విచారణను జూన్ 27కు వాయిదా వేసింది. ఉమ్మడి రాష్ట్రంలోని తెలుగు అకాడమీని 2022 మే 1న విభజించారు. ఈ నేపథ్యంలో తమకు పూర్తిస్థాయి పెన్షన్ అందజేయడం లేదని రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 15 మంది పిటిషన్లు దాఖలు చేయడంతో జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ తుకారాంజీ ధర్మాసనం ఇటీవల ఈ తీర్పు ఇచ్చింది.



## రోడ్లకు నిధులు తక్కువ..
# వసూళ్లు ఎక్కువ..

- రాష్ట్రంలో ఎన్‌హెచ్‌ల అభివృద్ధికి కేంద్రం ఖర్చు చేసింది రూ.20 వేల కోట్లే
- దీని కంటే టోల్, రోడ్ సెస్సే అధికం
- రూ.1.25 లక్షల కోట్లు ఇచ్చినట్టు గొప్పలు చెప్తున్న మోదీ సర్కారు

హైదరాబాద్, మే 11

రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధికి మోదీ సర్కారు ఇచ్చింది శూన్యమనే చెప్పవచ్చు.

తెలంగాణకు తొమ్మిదేండ్లలో రూ.1.25 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారులు మంజూరు చేసిన కేంద్రం.. ఖర్చు చేసింది మాత్రం రూ.20 వేల కోట్లే. ఇదే సమయంలో రాష్ట్రంలోని వాహనదారుల నుంచి టోల్ రూపంలో రూ.9 వేల కోట్లకుపైగా వసూలు చేసింది. పెట్రోలు, డీజిల్ అమ్మకాల ద్వారా వసూలు చేసిన రోడ్డు సెస్సు దీనికి అదనం. కొత్త జాతీయ రహదారుల ఏర్పాటు, రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయడం లాంటి పనులను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ చేపడుతుంది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణలో ప్రధాన ప్రాంతాలను కలిపే 14 స్టేట్ రోడ్లను జాతీయ రహదారులుగా గుర్తించి, నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదనలు, డీపీఆర్ సమర్పించింది. మోదీ సర్కారు అవసరమనుకున్న రహదారులకే అనుమతులు మంజూరు చేసింది. తొమ్మిదేండ్లలో రూ.1.25 లక్షల కోట్ల విలువైన పనులు మంజూరు చేసి, అందులో రూ.20 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేయడం తెలంగాణ పట్ల మోదీ సర్కారు వివక్షను స్పష్టం చేస్తున్నది.

కేంద్రం ఖజానా నుంచి ఇచ్చేది శూన్యం

వాస్తవానికి కేంద్రం జాతీయ రహదారుల అభివృద్ధికి తమ ఖజానా నుంచి ఖర్చుచేసేది శూన్యమే. రోడ్ల నిర్మాణ పనులు నిర్వహించే ఏజెన్సీలే టోల్ ట్యాక్స్ రూపంలో వాహనదారుల నుంచి సొమ్ము వసూలు చేసుకుంటాయి. కేంద్రం రోడ్ సెస్సు రూపంలో పెట్రోల్, డీజిల్‌పై ప్రతి లీటర్‌కు రూ.30 చొప్పున ఏటా రాష్ట్రం నుంచి రూ.వేల కోట్లు వసూలు చేస్తున్నది. రాష్ట్రాల నుంచి సాలీనా రూ.5 లక్షల కోట్లు పిండుకుంటున్నది. దీన్నిబట్టే కేంద్రం తెలంగాణ నుంచి ఎన్ని నిధులు వసూలు చేసిందో, రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి ఎంతిచ్చిందో అర్థం చేసుకోవచ్చు.

## తెలంగాణకు 4 రోజుల పాటు వర్ష సూచన.. ఆరెంజ్ అలెర్ట్ జారీ




హైదరాబాద్,

తెలంగాణలో రాగల నాలుగు రోజుల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.ఈ నెల 12న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తుందని పేర్కొంది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది.కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్న వాతావరణ శాఖ ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో అక్కడక్క ఈదుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. 14న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులతో వర్షాలు పడుతాయని చెప్పింది.

## డ్యామ్ కమ్ బరాజ్‌లానే మేడిగడ్డ డిజైన్..

- వినియోగంలో ఇబ్బందుల్లేవు: రిటైర్డ్ ఈఎన్సీ వెంకటేశ్వర్లు
- జస్టిస్ ఘోష్‌కు వివరించిన రిటైర్డ్ ఈఎన్సీ వెంకటేశ్వర్లు




హైదరాబాద్, మే11

కాళేశ్వరం ప్రాజెక్టులో కీలక మేడిగడ్డ బరాజ్‌ను డ్యామ్ కమ్ బరాజ్‌లానే డిజైన్ చేశామని, నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని న్యాయవిచారణ కమిషన్ చైర్మన్, జస్టిస్ పీసీ ఘోష్‌కు రామగుండం ఇరిగేషన్ సర్కిల్ రిటైర్డ్ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు వివరించారు.

కాళేశ్వరం ప్రాజెక్టు క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చిన జస్టిస్ ఘోష్, సంబంధిత అధికారులతో వరుసగా భేటీ అవుతున్నారు. ప్రాజెక్టుపై సందేహాలు, సాంకేతిక వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. ఇందులో భాగంగా మూడో రోజు శనివారం రిటైర్డ్ ఈఎన్సీ వెంకటేశ్వర్లును పిలిపించుకొని పలు వివరాలు తెలుసుకున్నారు. బరాజ్ అని చెప్పి డ్యామ్‌లా నిర్మించారా? అది ముందే తెలుసా? దానివల్ల ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని ఆరాతీసినట్లు తెలిసింది. మేడిగడ్డ బరాజ్‌ను డ్యామ్ కమ్ బరాజ్‌లానే డిజైన్ చేశామని, నిర్వహణలో ఎలాంటి ఇబ్బందీ ఉండబోదని రిటైర్డ్ ఈఎన్సీ వెల్లడించినట్టు సమాచారం. రెండు రోజులుగా రాష్ట్రంలో పర్యటించిన ఘోష్ శనివారం తిరిగి వెళ్లిపోయారు. మళ్లీ ఈ నెల 25, 26 తేదీల్లో వస్తానని నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులకు చెప్పినట్టు తెలిసింది.

## తవుడు బస్తాల మధ్య 7కోట్ల నగదు



ఏపీలో శనివారం ఉదయం ఓ ప్రమాదం సంచలనం సృష్టించింది. తూర్పుగోదావరి జిల్లా పోలీసులకు భారీగా నోట్ల కట్టలు దొరికాయి. నల్లజర్ల మండలం అనంతపల్లి సమీపంలో టాటా ఏస్ వాహనాన్ని ఓ లారీ ఢీకొంది. అంతే టాటా ఏస్ వాహనం బోల్తా పడగా.. అందులో చేపల మేత తవుడు బస్తాల మధ్య 7 అట్టపెట్టెల్లో నగదు బయటపడింది.

ఈ విషయాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇక్కడ దొరికిన మొత్తం నగదు సుమారు రూ.7కోట్లుగా అంచనా వేశారు. ఈ వాహనం విజయవాడ నుంచి విశాఖ వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. బోల్తాపడిన టాటా ఏస్ వాహన డ్రైవర్ తీవ్రంగా గాయపడటంతో అతడిని గోపాలపురం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



## 3వ ర్యాన్డమైజేషన్ ప్రక్రియ పూర్తి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

3వ ర్యాన్డమైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.శనివారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ఎన్.ఐ.సి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జనగామ జిల్లాకు సంబంధించి భువనగిరి-14,వరంగల్ -15 (ఎస్సీ),పార్లమెంట్ నియోజకవర్గ అసెంబ్లీ సెగ్మెంట్లకు 3వ ర్యాన్డమైజేషన్ ప్రక్రియ లో భాగంగా ఈ నెల 13వ తేదీన జరిగే పోలింగ్ నేపథ్యంలో పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రన్వీర్ చంద్ సమక్షంలో చేపట్టగా జనగాం,జయశంకర్ భూపాలపల్లి,హనుమకొండ జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు రిజ్వాన్ భాషా షేక్,భవేష్ మిశ్రా, సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు.రెండవ ర్యాన్డమైజేషన్ లో సిద్ధం చేసిన ఎన్నికల పోలింగ్ అధికారులను జనగామ జిల్లాలోని 869 పోలింగ్ కేంద్రాలకు మూడవ ర్యాన్డమైజేషన్ ప్రక్రియ చేపట్టి ప్రోసైడింగ్ అధికారులు,సహాయ ప్రొసైడింగ్ అధికారులు,ఇతర పోలింగ్ అధికారులను పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయింపులు జరిపారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి,నాలుగు జిల్లాల ఎన్ఐసి అధికారులు,ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో భాగంగా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

### ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఎన్నికల విధులపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం మే 13వ తేదీన జరిగే ఎన్నికల నిర్వహణకు అన్ని విధాల సర్వసన్నద్ధం కావాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ కంట్రోల్ రూం ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కంట్రోల్ రూం ద్వారా జిల్లాలోని మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలను నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు.జనగామలో (32),ఘనపూర్ (స్టేషన్) (35),పాలకుర్తి (36) సెక్టార్లు ఉన్నాయని వివరించారు.ఈ మేరకు ప్రతి నాలుగు సెక్టార్లకు కలిపి ఒక అధికారిని నియమించినట్లు తెలిపారు.విధుల్లో పాల్గొనే అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు.అలాగే ప్రతి రెండు గంటలకోసారి ఓటరు ట్రాకింగ్ రిపోర్ట్ ను ఇవ్వాలని ఆదేశించారు.పోలింగ్ రోజు (మే 13)న మాక్ పోల్ ను పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో తప్పనిసరిగా నిర్వహించాలి తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు,విద్యుత్, తదితర మౌలిక సదుపాయాలను సరిచూసుకోవాలన్నారు.ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ,అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి





మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

రానున్న రోజుల్లో అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ ఉత్తర్వుల ప్రకారం,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని పెద్దపహాడ్, గోపారాజుపల్లి,వడ్లకొండ, చిటకోడూరు,శామీర్పేట్ పీపీసీలు, రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం,లింగాల ఘనపూర్ మండలంలోని నెల్లుట్ల,పటేల్ గూడెం పీఏసీఎస్,ఐకేపీ కొనుగోలు కేంద్రాలు,పాలకుర్తి మండలంలోని విస్నూర్, చెన్నూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాల వర్షం పడే సూచనలు ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగిన చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు.ధాన్యం బస్తాలను తూకం వేసిన వెంటనే నెట్టు వేసుకొని వాటిపై టార్పాలిన్లతో రక్షణ కల్పించాలని,లారీలు వచ్చిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని ఆదేశించారు.ఈ క్రమంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని,కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.ఎటువంటి అలసత్వం తగదన్నారు. ఓపీఎంఎస్ లో కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కేంద్రాల పర్యవేక్షణలో డీఎం సీఎస్ ప్రసాద్,డీటీ సీఎస్ శ్రీనివాస్,దేవా, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా రాజేశ్వర్




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి సమక్షంలో మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు ఆయనతోపాటు పంది పెల్లి చంద్రారెడ్డి, గడ్డమీది ఆంజనేయులు, జిల్లా నర్సింగరావు పదిమంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సందర్భంగా , జంగిటి విద్యనాథ్, బాలకిషన్ గౌడ్, మాసాపేట రవీందర్ రెడ్డి , మహాత్మ చారి, తదితరులు పాల్గొన్నారు

## చాకలి బుచ్చవ్వ, చక్కల రాజు లకు పివిఆర్ ట్రస్ట్ చేయూత





గజ్వేల్,మర్కుక్, మే,11,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా బుచ్చవ్వ ఇంట్లో అగ్నిప్రమాదం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి వారి ట్రస్ట్ ఆధ్వర్యంలో వెంకట్రామిరెడ్డి సోదరులు రవీందర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అదే గ్రామానికి చెందిన చెక్కల రాజు ఇటీవల రోడ్డు ప్రమాద బారిన పడి మంచానికే పరిమితమైన విషయం తెలుసుకొని చెక్కల రాజును పరామర్శించి 10 000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మర్కుక్ మండల బిఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన బుచ్చవ్వ ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇంటిలోని వస్తువులన్నీ ఖాళీ బూడిద అయ్యాయాని, అదేవిధంగా నిరుపేద కుటుంబానికి చెందిన చెక్కల రాజు రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురై మంచానికి పరిమితం అయ్యాడని వారికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందజేసిన మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్,నాయకులు కరుణాకర్,కృష్ణ,నర్సింలు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మే 13 ప్రజాస్వామ్య పండుగ దినం



మే పదమూడు
సెలవు దినంకాదు
ప్రజాస్వామ్య
పండుగ దినం
ఓటర్లు పోలింగ్
బూత్ లల్లో
ఓట్లతో సందడి
చేయాలి రాబోయే
ఐదేళ్ల పాలనను
శాసించాలి

నీ చూపుడు వేలు సిరా
చుక్క..

రాజ్యాధికారానికిజి
దశ దిశ కావాలి....
ఒక్క ఓటు అని వదిలేస్తే
భవిష్యత్తు గందరగోళం
ఒకే ఒక ఓటు
ఫలితాలు తారు మారు

పయనించే బస్సు మిస్సైతే
ఆలస్యంగానైనా
ప్రయాణం చేయచ్చు

అదే ఓటు వేయకపోతే
ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికల్లో
ఓటు వేసే అవకాశం
కోల్పోయినట్లేజి

ప్రశ్నించే గొంతుక
మూగబోయినట్లే.....

ఒక్క ఓటు తేడా
ఎన్నో సంచలనాలను
సృష్టించింది...

ప్రభుత్వాలు
కూలిపోయాయిజి
అధికారాలు
దూరమైనాయిజి
చేతికి అందివస్థాయన్న
అవకాశాలు
రాకుండా పోయాయి....

ఐదేళ్లకోసారి
వరుసలో నిలబడి
ఐక్యతను చాటాలి

ఓటుతో ప్రగతి
పురోగతికి
పాటుపడాలిజి
ఓటే వజ్రాయుధం
ఓటే ప్రజాస్వామ్యానికి
ఇరుసు....

పేదరికం,నిరుద్యోగం,ద్రవ్యోల్బణం
ఆర్థిక అసమానతలు,ఆర్థిక దోపిడి లింగ
వివక్ష,మానవ అక్రమ
రవాణాకు అడ్డుకట్ట
వేసే నాయకులు కావాలి....

నేరమయ రాజకీయాలను
ఓటుతో అడ్డుకోవాలి
పోలింగ్ కేంద్రాలకు
ఓటర్లు పోటెత్తాలి

రాజకీయాలు వద్దు
పార్టీల రాద్ధాంతాల
పద్దులు వద్దు

ఓటుతో సుపరిపాలనకు
శ్రీకారం అంబేద్కర్ ఆశయాల
సాకారం

ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం
ప్రజాస్వామ్య స్ఫూర్తిని
ప్రపంచ దేశాలకు చాటుదాం......

నేదునూరి కనకయ్య
రాష్ట్ర అధ్యక్షులు
(తెలంగాణ ఎకనామిక్ ఫోరం,తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం తెలంగాణ వికాస వేదిక)
కరీంనగర్ ఫోన్ 9440245771

## ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

### -నేషనలిస్ట్ స్టూడెంట్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పూరెళ్ల నితీష్

మన సాక్షి గొంతుక మే 11(చెన్నూర్)

ఈరోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకి విరుద్ధంగా వ్యవహారిస్తూ అడ్మిషన్స్ చేస్తున్న ఇంటర్మీడియట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నేషనలిస్ట్ స్టూడెంట్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పూరెళ్ల నితీష్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని ఇంటర్మీడియట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారిస్తూ అడ్మిషన్ల కోసం విద్యార్థుల ఇళ్ల చుట్టూ ప్రదక్షనలు చేస్తూ.విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెబుతూ అడ్మిషన్లు చేపడుతున్నారని.అడ్మిషన్ల సమయంలో చెప్పిన ఫీజులకి తర్వాత వసూలు చేసే ఫీజులకి పొంతన ఉండడం లేదని అన్నారు.అదే విద్యార్థులు టీసీల విషయంలో అధిక ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్న సందర్భాలు కోకొల్లలు అని.ఇంత జరుగుతున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మాత్రం మౌనంగా ఉండడం మాత్రం శోచనీయం.ఇప్పటికైనా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి స్పందించి తప్పుడు ప్రకటనల ద్వారా మోసపూరిత హామీల ద్వారా అడ్మిషన్ల కోసం తిరుగుతున్న ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకొని విద్యార్థులు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నేషనలిస్ట్ స్టూడెంట్ కాంగ్రెస్ పక్షాన డిమాండ్ చేస్తునమాని వారు అన్నారు.










# జంగిటి విద్యనాథ్ దంపతుల వివాహ దినోత్సవ వేడుకలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ దంపతుల వివాహ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గోపాల్ నగర్ గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఘనపురం నాగేష్ , పోశయ్య, గంగరబోయిన మహేందర్ ,చింతల కర్ణాకర్, నాగభూషణం ,జనార్ధన్, గంగరబోయిన ఐలయ్య ,క్రాంతి ఆధ్వర్యంలో , శాలువలతో సన్మానించి కేక్ కట్ చేపించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇలాంటి పెళ్లి రోజులు ఎన్నో జరుపుకోవాలని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

---

# చెల్లి పరీక్ష కోసం వెళ్తూ.. రోడ్డు ప్రమాదంలో అక్క మృతి



**కరీమాబాద్, మే 11 :** చెల్లిని పరీక్ష రాయించేందుకు తీసుకెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్క దుర్మరణం చెందింది. వరంగల్ జిల్లా కరీమాబాద్ ప్రాంతానికి చెందిన నాగపురి కాళి-సంధ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు నాగపురి తన్మయ్(23), సాయిహర్షిత ఉన్నారు.సాయిహర్షితను ఎప్‌సెట్ రాయించేందుకు తల్లి, పెద్ద కూతురు తన్మయ్‌తో కలిసి కారులో శనివారం హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో ఘట్‌కేసర్ సమీపంలో కారును డీసీఎం ఢీకొట్టడంతో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నాగపురి తన్మయ్ (23) అక్కడికక్కడే మృతిచెందగా, మిగతా ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాదంతో కరీమాబాద్‌లో విషాదం నెలకొన్నది.

# ఎన్నికల సామాగ్రి పంపిణీలో అలసత్వం వహించకూడదు

**-జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

ఎన్నికల సామాగ్రి పంపిణీలో అలసత్వం వహించకూడదని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.శనివారం ఈవీఎం,వివిపాట్ ల పంపిణీ ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు.అనంతరం పార్లమెంట్ ఎన్నికలకి సంబంధించిన పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియపై అధికారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 869 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు.పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియపై ఎక్కడా కూడా ఎటువంటి నిర్లక్ష్యం, అలసత్వం తగదన్నారు.బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్ లపై స్టిక్కర్లను జాగ్రత్తగా అతికించాలన్నారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఆయా సెక్టార్ కు చెందిన పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ అధికారులకు సామగ్రి పంపిణీ,బందోబస్తుతో ఈవీఎంలు,వీవీ ప్యాట్ లను కేటాయించిన వాహనాల్లో ఆయా పోలింగ్ కేంద్రాలకు అత్యంత జాగ్రత్తగా,పకడ్బందీగా సకాలంలో చేరాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ ఏఆర్వో,ఆర్డిఓ డి.కొమురయ్య,ఎన్నికల విభాగం అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల తూకంలో జాప్యంపై రోడ్డెక్కిన రైతులు





- చిన్న రైతుల వడ్లు తూకం వేస్తలే
- పెద్ద రైతులవి మాత్రమే వేస్తుండ్రు
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇట్లలేకుండె
- నిర్వాహకుల తీరుపై మండిపాటు

**కల్హేర్, మే 11**

ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించి రోజులు గడుస్తున్నా తూకం చేయడం లేదని ఆరోపిస్తూ రైతులు రోడ్డెక్కారు. సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం మార్డి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో 15 రోజులుగా వరి కుప్పలు పోశామని రైతులు తెలిపారు. తీసుకువచ్చిన వడ్లను క్రమపద్ధతిలో తూకం చేయకుండా చిన్న రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఓ ఇద్దరు నాయకులు ఐకేపీ సీసీకి ఫోన్ చేసి ఫలానా పెద్ద రైతు అని చెప్పగానే వారివే తూకం వేస్తున్నారని మండిపడ్డారు. నాలుగైదు రోజులకు ఓ లారీ వస్తుందని, తొందరగా వడ్లు తరలించడం లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పద్ధతి ప్రకారం కొనుగోళ్లు జరిగాయని పేర్కొన్నారు. ధాన్యం కేంద్రంలో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

## 8 క్వింటాళ్ల జొన్నలే కొంటున్నరు బీఆర్ఎస్ పాలనలో ఈ నిబంధన చూడలేదు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఎదుట రైతు ఆవేదన

'నేను యాసంగిలో నా రెండున్నర ఎకరాల పొలంలో జొన్న పంట సాగు చేసిన. కరెంటు కోతలు, సాగునీటి సమస్యలను తట్టుకుని పండించిన. 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. వాటిని అమ్ముదామంటే.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎకరాకు 8 క్వింటాళ్లు మాత్రమే కొంటామని అధికారులు చెప్తున్నారు. ఎకరాకు 8 క్వింటాళ్లు కొంటామనడం ఎక్కడి నిబంధన? ఇప్పటి వరకు 20 క్వింటాళ్లు అమ్మిన. మిగిలిన పంట ఇంటి దగ్గరే ఉంది.ఇప్పుడు వాటిని నేను ఏం చేయాలి? బీఆర్ఎస్ పాలనలో ఇలాంటి నిబంధనలు ఎన్నడూ చూడలేదు. రైతులు పండించిన ప్రతి గింజనూ కొన్నారు' అంటూ ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని కప్పర్లకు చెందిన రైతు గంగ్రత్ భగవాండ్లు.. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ ఇంటికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశాడు.అలాగే.. తలమడుగు మండలం లింగిలో మహిళా రైతు రాజ్యలక్ష్మి తమ జొన్న పంట అకాల వర్షానికి తడిసిపోయిందని, తడిసిన పంటను అధికారులు కొంటలేరని తెలిపింది. జొన్నల కొనుగోళ్ల సమస్యపై అధికారులతో చర్చిస్తామని, పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకపోతే రైతులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని ఎమ్మెల్యే అనిల్ రైతులకు హామీ ఇచ్చారు.

# పోలీసుల తనిఖీల్లో రూ.2 కోట్ల మద్యం పట్టివేత..



**హైదరాబాద్,**

మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌లో పోలీసుల తనిఖీలలో రూ.2 కోట్ల మద్యం పట్టుబడింది. సేంద్రీయ ఎరువులు తీసుకెళ్తున్న వాహనంలో మధ్యలో మద్యం బాటిళ్లు పెట్టి తరలిస్తుండగా బాలానగర్ చౌరస్తాలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కాగా ఈ మద్యం గోవా రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రాంతం రాజమండ్రికి తరలిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. లారీలో 80 శాతం మేరకు మందు కాటన్‌లు నింపి పోలీసులు గుర్తించకుండా మిగతా భాగంలో వర్మి కంపోస్ట్ నింపారు. లారీలో రాయల్ క్వీన్ 1200 కాటన్‌లు, రాయల్ బ్లూ 800 కాటాలు ఉన్నాయని పోలీసు అధికారులు తెలిపారు.కాటన్‌లో 48 సీసాల ఉన్నాయని మహబూబ్‌నగర్ జిల్లా డీఎస్పీ వెంకటేశ్వర్లు మీడియాకు వివరాలు వెల్లడించారు. పట్టుబడ్డ మద్యం మొత్తం రూ.2,07,36,000 విలువ ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని మిగిలిన వివరాలను త్వరలో వెల్లడిస్తామని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు.

### వేర్వేరు ప్రాంతాల్లో..

ఎన్నికల సమీపిస్తున్న సమయంలో మద్యం రవాణాపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈక్రమంలో సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం రేవూరు గ్రామ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న రూ. 10 లక్షల రూపాయల విలువైన మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. కోదాడకు చెందిన ఒక వైన్‌షాప్ నుంచి మినీ వ్యాన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్న 119 కాటన్ల మద్యాన్ని పక్కా సమాచారం మేరకు పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.

అలాగే వరంగల్ జిల్లా వర్ధన్నపేట శివారు డీసీ తండా చెక్‌పోస్ట్ వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా కారులో తరలిస్తున్న నాలుగు లక్షల రూపాయలను పోలీసులు సీజ్ చేశారు. వరంగల్ జిల్లాలో ఎన్నికల కోడ్ దృష్ట్యా మద్యం దుకాణాలను ఆబ్కారీ అధికారులు సీజ్ చేశారు. నిబంధనల మేరకు వైన్‌షాపులు మూసివేసినట్లు తెలిపారు. వర్ధన్నపేటలో ఓ మద్యం దుకాణం సీజ్ చేసే క్రమంలో అధికారులు, మద్యంప్రియులకు మధ్య వాగ్వాదం చోటు-చేసుకుంది.

# 'విద్యుత్తు సిబ్బంది శ్రమను గుర్తించండి'



**హైదరాబాద్, మే 11**

ఎండనకా.. వాననకా శక్తికి మించి రేయింబవళ్లు పనిచేస్తూ కోతల్లేకుండా విద్యుత్తునందిస్తున్న విద్యుత్తు ఇంజినీర్లు, సిబ్బంది శ్రమను వినియోగదారులు గుర్తించాలని తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీఎస్‌పీఈ జేఏసీ) కోరింది. సాంకేతిక కారణాలతోనే విద్యుత్తు అంతరాయాలు ఏర్పడుతున్నాయనే తప్ప, ఇందులో తమ నిర్లక్ష్యం ఏమీ లేదని జేఏసీ చైర్మన్ సాయిబాబా, కన్వీనర్ పీ రత్నాకర్‌రావు, కో చైర్మన్ శ్రీధర్, కో కన్వీనర్ బీసీరెడ్డి, పీ సదానందం స్పష్టంచేశారు. పలు మాధ్యమాల్లో విద్యుత్తు అంతరాయానికి సిబ్బందిని, ఇంజినీర్లను బాధ్యులను చేయడం తమను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు.సిబ్బంది కొరత.. ఉష్ణోగ్రతల్లో మార్పులు.. విద్యుత్తు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో విద్యుత్తు సిబ్బంది రెట్టింపు పనిభారంతో సేవలందిస్తున్న విషయాన్ని అంతా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వైపరీత్యాలు, గాలివానలతో చెట్లకొమ్మలు విరిగిపడి అంతరాయం ఏర్పడుతుందని, ఈ క్రమంలో తక్షణమే విద్యుత్తు సరఫరాను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. వేసవి డిమాండ్ నేపథ్యంలో టీఎస్ఎస్పీడీసీఎల్ పరిధిలో 4,353 ట్రాన్స్‌ఫార్మర్లు అదనంగా ఏర్పాటు చేశామని, మరో 250 వరకు క్షేత్రస్థాయి కార్యాలయాల్లో అందుబాటులో ఉంచామని వివరించారు. ఈ వేసవిలోనూ కోతల్లేకుండా విద్యుత్తునందిస్తున్న సిబ్బందిని, ఇంజినీర్లను ఈ సందర్భంగా జేఏసీ నేతలు అభినందించారు.

# పింఛను దానం కాదు.. హక్కు..

**- రిటైర్డ్ ఉద్యోగులకు పూర్తి పెన్షన్ ఇవ్వండి..**
**- జాప్యం జరిగినందుకు 6% వడ్డీ కూడా ఇవ్వాలి**
**- 2 వారాల్లో చెల్లింపులు పూర్తి చేయాలి**
**- తెలుగు అకాడమీలకు హైకోర్టు ఆదేశాలు**
**- సర్వీసు రికార్డులను ఇరు రాష్ట్రాలు మార్చుకోవాలని సూచన**



**హైదరాబాద్, మే 11**

తెలుగు అకాడమీలో పనిచేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు హైకోర్టు భారీ ఊరట కలిగించింది. వారికి పెన్షన్ బకాయిలతో పాటు, జాప్యం జరిగినందుకు వడ్డీ చెల్లించాలని ఆదేశించింది. ఈ ప్రక్రియను రెండు వారాల్లో పూర్తి చేయాలని స్పష్టం చేసింది. పింఛను అనేది రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చే దానమో, వరమో కాదని.. రాజ్యాంగబద్ధమైన హక్కు అని స్పష్టం చేసింది. ఫిర్యాదిదారైన బి.వరలక్ష్మి సహా మరో 14 మంది ఉమ్మడి రాష్ట్ర తెలుగు అకాడమీలో వివిధ పోస్టుల్లో ఉద్యోగాలు చేసి 2014 జూన్ 2 (అపాయింటెడ్ డే) తర్వాత రిటైర్ అయ్యారు. ఉమ్మడి తెలుగు అకాడమీ విభజన వివాదాలు పెండింగ్‌లో ఉండటం, నిధులు, ఉద్యోగుల పంపకాలు తేలకపోవడంతో పింఛన్లు సక్రమంగా చెల్లించలేదు. దాంతో వారు 2020లో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వాదనలు విన్న హైకోర్టు.. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు రెండు నెలల్లో పిటిషనర్‌లు సహా ఉద్యోగుల విభజనను పూర్తిచేయాలని ఆదేశాలు జారీచేసింది. ఆస్తులు - అప్పులను 58శాతం, 42 శాతం నిష్పత్తిలో రెండు రాష్ట్రాలు పంచుకోవాలని పేర్కొంది.

ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని సుప్రీంకోర్టు చెప్పడంతో ఏపీ, తెలంగాణ ఉద్యోగుల విభజన, నిధులు, పెన్షన్ నిధుల విభజనపై ఒప్పందానికి వచ్చాయి. ఈ ఒప్పందం ప్రకారం పింఛర్లకు వారి స్థానికత ఆధారంగా ఆయా అకాడమీలు నేరుగా చెల్లింపులు చేయాలని నిర్ణయించారు. ఆ తర్వాత 2022 మే 1న తెలుగు అకాడమీని ఇరురాష్ట్రాల మ?ధ్య విభజించి.. ప్రత్యేక తెలుగు అకాడమీలు ఏర్పాటు చేశారు. ఒప్పందం ప్రకారం తెలంగాణ 11 మందికి.. ఏపీ నలుగురికి పూర్తిస్థాయి పింఛను చెల్లించాల్సి ఉంది. దీనిపై తెలంగాణ తెలుగు అకాడమీ అభ్యంతరం తెలిపింది. విభజన చట్టం ప్రకారం పింఛనర్లు ఏ రాష్ట్రానికి కేటాయించినా.. 42 శాతం తెలంగాణ, మిగతా 58 ఏపీ చెల్లించాలని.. వారిని ఏ రాష్ట్రానికి కేటాయించారనేదాంతో సంబంధం లేదని పేర్కొంది. ఏపీ మాత్రం స్థానికత కలిగిన వారికి పూర్తిస్థాయి చెల్లింపులు చేస్తామని పేర్కొంది.

ఈ వివాదం నేపథ్యంలో తమకు పూర్తిస్థాయి పింఛను రావడం లేదని పేర్కొంటూ పిటిషనర్‌లు మళ్లీ 2023 డిసెంబర్‌లో హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ తుకారాంజీల ధర్మాసనం.. సుప్రీంకోర్టు ఎదుట ఇరు రాష్ట్రాలు అంగీకరించిన ఒప్పందం ప్రకారం.. రెండు రాష్ట్రాలు వారి వైపు నుంచి లాంఛనాలను పూర్తిచేయాలని స్పష్టం చేసింది. ఉద్యోగుల కేటాయింపులకు అనుగుణంగా 15 రోజుల్లోగా ఉద్యోగులు, పింఛనర్ల సర్వీసు రికార్డులు, రిజిస్టర్లను ఒకరికొకరు బదిలీ చేసుకోవాలని పేర్కొంది. పిటిషనర్‌ల పింఛన్లను మళ్లీ లెక్కగట్టి.. మిగిలిన బకాయిలను రెండువారాల్లో చెల్లించాలని తెలిపింది. ఆలస్యం చేసినందుకు ఆరు శాతం వడ్డీని అదనంగా చెల్లించాలని పేర్కొంది. ఇరు రాష్ట్రాల తెలుగు అకాడమీలు ఈ ఆదేశాలను అమలు చేసి జూన్ 24 లోపు హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)కు నివేదికను సమర్పించాలని తెలిపింది. నివేదికలను ఇచ్చిందీ లేనిదీ పరిశీలించడానికి కేసును జూన్ 27న మళ్లీ లిస్ట్ చేయాలని సూచించింది.

# తోటలు ఏవీ..?

**- గాడితప్పిన హార్టికల్చర్**
**- పండ్ల తోటల సాగుపై దృష్టిసారించని అధికారులు**
**- స్వయం ఉపాధి కోల్పోతున్న గిరిజనులు**

**ఏటూరునాగారం రూరల్, ఏప్రిల్ 23:** గిరిజనులకు పెద్ద దిక్కుగా ఉన్న ఐటీడీఏ క్రమేపీ తన అస్తిత్వాన్ని కోల్పోతోందా..? అంటే అవుననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గిరిజనుల బతుకుల్లో వెలుగులు నింపేందుకు ఏర్పడిన ఐటీడీఏ లక్ష్యానికి దూరంగా వెళ్తుందనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. 32 శాఖల ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గిరిజనుల బతుకులు మార్చేందుకు ఐటీడీఏకు అంకురార్పణ జరగ్గా క్రమేణా కొన్ని శాఖలు పూర్తిగా కనుమరుగయ్యాయి. మరికొన్ని నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ప్రభుత్వాల చిన్నచూపు ఐటీడీఏకు శాపం కాగా.. వనరులు ఉన్నా అధికారుల్లో చిత్తశుద్ధి లోపించడంతో గిరిజనులు స్వయం ఉపాధికి దూరమవుతున్నారు. వందలాది ఎకరాల్లో భూములున్నప్పటికీ ఉద్యాన శాఖ కుంటుపడుతోంది. ఉద్యాన పంటలతో ఆర్థిక స్వావలంబన సాధించుకోవాలనుకుంటున్న రైతుల ఆశలు నీరుగారుతున్నాయి. ఐటీడీఏలోని ఉద్యాన శాఖ(హార్టికల్చర్)పై ఐటీడీఏ అధికారుల చిన్నచూపుతో ఆ శాఖ క్రమేణా కనుమరుగవుతోందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భూములు ఉన్నప్పటికీ గిరిజనుల ఉపాధి కల్పనకు ఊతమిచ్చే పండ్ల తోటల పెంపకంపై ఆ శాఖ దృష్టి పెట్టడం లేదు. నిధులలేమి సాకుతో ఆ శాఖకు ఉన్న భూములను గాలికొదిలేశారు. మూడేళ్లుగా ఆ శాఖకు ఉన్న భూములన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. గిరిజన రైతులకు భూములను లీజుకిస్తే ఆ భూముల్లో పండ్ల తోటల పెంపకానికి గిరిజనులు ముందుకొచ్చేవారని పలువురు తెలుపున్నారు. పండ్ల తోటల పెంపకంపై ఐటీడీఏ దృష్టిపెడితే గిరిజనులకు ఎంతో లబ్ధిచేకూరుతుందని గిరిజనులు అంటున్నారు.

భూములున్నా.. ఫలితం శూన్యం

హార్టికల్చర్ శాఖ పరిధిలో భూములున్నప్పటికీ ఫలితం మాత్రం శూన్యంగా కనిపిస్తోంది. ఏటూరునాగారంలోని ఎక్కెలలో సుమారు 20 ఎకరాలు, రామన్నగూడెం వైపు వెళ్లే రహదారికి ఆనుకుని సుమారు ఆరెకరాల హార్టికల్చర్ భూములున్నాయి. ప్రస్తుతానికి ఆ భూములన్నీ ఖాళీగానే ఉన్నాయి. మండలకేంద్రంలోని వారే కాకుండా ఐటీడీఏ పరిధిలోని ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఏ ప్రాంతానికి చెందిన గిరిజనులకైనా ఇక్కడికి వచ్చి ఉద్యాన పంటలు పండించి ఉపాధి పొందే అవకాశం ఉంది. అయితే అధికారులు ఆ దిశగా గిరిజన రైతులను ప్రోత్సహించడం లేదు. ఐటీడీఏ కార్యాలయానికి సమీప దూరంలోనే సుమారు 25 ఎకరాల భూములున్నా అవి నిరుపయోగంగా మారాయి.

# ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి : ఈసీ




తెలంగాణలో రెండ్రోజుల్లో లోక్ సభ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో సీఈఓ వికాస్ రాజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.. మే 13 పోలింగ్ రోజున అన్ని కంపెనీలు ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని, ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూన్ 1న సాయంత్రం 6.30 గంటల వరకూ ఎగ్జిట్ పోల్స్ పై నిషేధం ఉంటుందని, టీవీ ఛానల్స్, వెబ్ సైట్స్, ఇంటర్నెట్ ప్లాట్ ఫామ్స్.. ఇలా ఎక్కడ ఎగ్జిట్ పోల్స్ ఇచ్చినా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఏ పార్టీ తరఫున ప్రకటన ఇవ్వాలన్నా ఈసీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు.

తెలంగాణలో ఎన్నికలకు 87 వేలకు పైగా బ్యాలెట్ యూనిట్లను వాడామన్నారు. హోం ఓటింగ్, సర్వీస్ ఓటింగ్ ముగిసిందని తెలిపారు. హోం ఓటింగ్ తో 21,680 మంది వేయగా.. ఇప్పటి వరకూ ఉన్న సమాచారం ప్రకారం.. 1,88,000 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసినట్లు తెలిపారు. ఇంకా ఎన్ని పోస్టల్ బ్యాలెట్స్ వచ్చాయో పూర్తిగా లెక్కించాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో 90 వేల మంది ఎన్నికల విధులలో ఉంటారని, 34,973 మంది ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికేట్ తీసుకుని ఓటు వేస్తారని వివరించారు.

ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్ వివరాలు తెలుసుకోవాలంటే 1950 నంబర్ కు స్లిప్ పై ఉన్న నంబర్ ఎస్ఎంఎస్ చేస్తే పోలింగ్ స్టేషన్ డీటెయిల్స్ మొబైల్స్ కు వస్తాయని తెలిపారు. వేసవి దృష్ట్యా పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. పోలింగ్ బూత్ లలో డ్రింకింగ్ వాటర్, ఫ్యాన్లు, కూలర్లు పెట్టాలని బూత్ నిర్వాహకులకు సూచించామని, పారామెడికల్ సిబ్బంది మెడిసిన్ తో అందుబాటులో ఉంటారని తెలిపారు.

# ఏపీలో 144 సెక్షన్..

**సైలెన్స్ పీరియడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఈసీ**




ఏపీలో ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను సీఈవో ముఖేష్ కుమార్ వెల్లడించారు. ఈ నెల 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అరకు, పాడేరు, రంపచోడవరంలో సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుండగా%ౌ% పాలకొండ, కురుపాం, సాలూరులో సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుందని తెలిపారు.ఆయా నియోజకవర్గాల్లో 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్ స్టార్ట్ అవుతుందని తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది.. రాజకీయ ప్రచారం పూర్తిగా నిలిచిపోతుందన్నారు. రేపు ఉదయం నుంచి సాయంత్రం లోగా %ఈవీ% మెషిన్లు పోలింగ్ కేంద్రాలకు చేరతాయి. ఉదయం 7 లోపు మాక్ పోలింగ్ పూర్తి చేసి పోలింగ్ ప్రారంభించాలి. పోలింగ్ స్టేషన్ లో ఒక పోలింగ్ ఏజెంట్ మాత్రమే ఉండాలి. పోలింగ్ స్టేషన్ కు 200 మీటర్ల పరిధిలో ఎలాంటి ప్రచారం చేయకూడదు. జూన్ 1 వరకూ ఎగ్జిట్ పోల్ చేయకూడదు అని తెలిపారు.రాష్ట్రంలో 10,30,000 మంది యువ ఓటర్లు ఉన్నారని, పోలింగ్ కేంద్రాల్లోకి ఫోన్లకు అనుమతి లేదని వివరించారు. ఇక, 46,389 పోలింగ్ స్టేషన్ లలో 12,438 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, 34,651 పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఉంటుందని సీఈవో ముకేశ్ కుమార్ మీనా తెలిపారు.

# ఓటేసి వద్దామని!

## హైదరాబాద్ నుంచి పయనమైన ఓటరు

**-ప్రయాణికులతో బస్, రైల్వే స్టేషన్లు కిటకిట**
**-ఏపీ దారులు.. వాహనాలతో బారులు**
**-ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల్లో చార్జీల మోత**



భవితకు దారి చూపించే ఓటు హక్కును వినియోగించుకోవడానికి జనం ఊరి బాట పడుతున్నారు. ప్రభుత్వాల ఏర్పాటులో భాగమయ్యేందుకు తమకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి బాధ్యతగా కదులుతున్నారు. విద్య, ఉపాధి, ఇతర అవసరాల కోసం ఏ ప్రాంతంలో ఉంటున్నా.. ఓటు వేసి.. ప్రజాస్వామాన్ని బలపరిచేందుకు సొంతూళ్లకు పయనమవుతున్నారు. ఓట్ల పండుగ కోసం పౌరులు పల్లె బాట పడుతుండటంతో హైదరాబాద్‌లోని బస్, రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. రెండో శనివారం, ఆదివారాలతో పాటు సోమవారం పోలింగ్ సందర్భంగా వరుస సెలవులు రావడంతో జనం సొంతూళ్లకు బయలుదేరుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్, సికిందరాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లతో పాటు జేబీఎస్, ఎంజీబీఎస్ వంటి ప్రధాన బస్ స్టేషన్లలో అడుగు పెట్టలేనంత రద్దీ ఉంది. బస్సు, రైలు రాగానే ప్రయాణికులు కిటికీల గుండా తోసుకుంటూ ఎక్కడం పరిస్థితిని తెలియజేస్తోంది. ఏపీకి వెళ్లే రైళ్లు ప్రయాణీకులతో కిటకిటలాడుతున్నాయి.

పలు రైళ్లలో వెయిటింగ్ లిస్ట్ చాంతాడంత ఉంది. దూరప్రాంతాలకు వెళ్లాల్సిన వారు రిజర్వేషన్ కన్‌ఫర్మ్ కాకున్నా వెయిటింగ్ లిస్టు టికెట్లతోనే ప్రయాణిస్తున్నారు. మరికొందరు ప్రయాణానికి ఒక రోజు ముందుగా ఇచ్చే తత్కాల్ టికెట్ల కోసం రిజర్వేషన్ కౌంటర్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఏపీలో అసెంబ్లీతో పాటు లోక్‌సభ ఎన్నికలు కూడా జరుగుతుండటంతో అటు వైపు వెళ్లే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. సంక్రాంతి పండుగ సమయంలో ఏపీకి వెళ్లే మార్గాల్లో ఎంతటి రద్దీ ఉంటుందో.. ప్రస్తుతం అలాంటి దృశ్యాలే ఆవిష్కృతమవుతున్నాయి. హైదరాబాద్ నుంచి ఏపీకి వెళ్లే దారులు బస్సులు, ప్రైవేటు వాహనాలతో నిండిపోయాయి. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద విజయవాడ వైపు వెళ్లే వాహనాలు బారులు తీరాయి. లక్షలాది మంది ఓటర్లు మహా నగరం నుంచి వివిధ ప్రాంతాలకు బయలుదేరడంతో శనివారం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జాం ఏర్పడింది. నగరం నుంచి ఏపీకి వెళ్లేందుకు బస్సులు ఆగే మియాపూర్, కూకట్‌పల్లి, అమీర్‌పేట, లక్డీకాపుల్, ఎల్బీనగర్ తదితర బస్ స్టాపుల్లో ప్రయాణికుల రద్దీ కనిపించింది. కాగా, నగరంలో ఉండే ఏపీ ఓటర్లను పలు పార్టీల వారు దగ్గరుండి తీసుకెళుతున్నారు. బస్సు బయలుదేరే ముందు రూ.2,500 నగదు ఇస్తున్నారు. ఓటు వేశార రూ.2,500 ఇస్తామని, తర్వాత బస్సులో నగరానికి తీసుకొస్తామని చెబుతున్నారు.

### బస్సుల్లో చార్జీల బాదుడు..

హైదరాబాద్ నుంచి ఏపీకి డిమాండ్ పెరగడంతో టీఎస్ ఆర్టీసీ 30 నుంచి 50 శాతం వరకు చార్జీలు పెంచేసింది. రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నామని అధికారులు చెబతున్నారు. మరోవైపు, ప్రైవేట్ బస్సుల్లో ఆర్టీసీ చార్జీలకు రెండింతలు వసూలు చేస్తున్నారు. ఉదాహరణకు హైదరాబాద్ నుంచి విజయవాడకు ఏసీ బస్సులో రూ.1,300 ఉండగా.. ప్రస్తుతం రూ.2,600 తీసుకుంటున్నారని పలువురు ఓటర్లు చెబుతున్నారు. నాన్ ఏసీ బస్సులో రూ.800 వసూలు చేస్తున్నారని వాపోతున్నారు.

### సికింద్రాబాద్-విశాఖపట్నం ప్రత్యేక రైలు

ఓటు వేసేందుకు వెళ్లే వారి కోసం ఆదివారం సికింద్రాబాద్-విశాఖపట్నం(07097), సోమవారం విశాఖపట్నం-సికిందరాబాద్(07098) ప్రత్యేక రైలును నడుపుతున్నట్టు రైల్వే అధికారులు తెలిపారు. ఆది, సోమవారాల్లో సికిందరాబాద్, కాచిగూడ, లింగంపల్లి నుంచి గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు వెళ్లి వచ్చే రైళ్లకు అదనపు కోచ్‌లను ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు.

# పల్లెలకు పాకిన 'ఆన్‌లైన్' బెట్టింగ్

**- ప్రాణాల మీదకు తెస్తున్న 'గ్యాబ్లింగ్' వ్యసనం**
**- రూ.10వేల నుంచి రూ.లక్షల వరకు పందెం**
**- కేసముద్రం మండలంలో గతంలో ఇద్దరి ఆత్మహత్య!**
**- అప్పుల పాలవుతున్న తల్లిదండ్రులు**
**- క్రికెట్, కబడ్డీలపై బెట్టింగ్, పేకాట, ఇతర పందాలన్నీ ఇంటర్‌నెట్‌లో లభ్యం**




**కేసముద్రం, మే 3 :** ఒకప్పుడు జూదం అంటే ఒక ప్రాంతంలో నలుగురు చేరి డబ్బులు పెట్టి ఆడేవారు. నేటి ఆధునిక స్మార్ట్ ఫోన్ యుగంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనం పల్లెల్లోకి పాకింది. 'ఆన్‌లైన్'లో బెట్టింగ్.. ఐపీఎల్ క్రికెట్, కేపీఎల్ కబడ్డీ, పేకాట, ఇతర గ్యాంబ్లింగ్ (జూదం) గేమ్‌లు ఏదైనా సరే యువకుల ప్రాణాలను బలిగొంటూ కుటుంబాలను నాశనం చేస్తు న్నాయి. ఒకప్పుడు విదేశాల్లో, నగరాల్లో అందుబాటులో ఉన్న ఈ ఆన్‌లైన్ జూదం ఆటలు స్మార్ట్‌ఫోన్, ఇంటర్‌నెట్ సౌకర్యాలతో మారుమూల పల్లెలకు చేరాయి. పైకి కనిపించకుండా జాపకింద నీరులా ఆన్‌లైన్ జూదంలో వేలకు వేలు మాయమవుతుడడంతో పలువురు యువకులు లక్షల్లో అప్పులపాలవుతున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బులు కోల్పోయి అప్పుల పాలైన వారు ఎటూ పాలుపోక ఆత్మహత్య చేసుకుంటూ కుటుంబ సభ్యులకు తీరని శోకం మిగులుస్తున్నారు. ఇదే నేపథ్యంతో రెండేళ్ల క్రితం కేసముద్రం మండలంలో ఇద్దరు యువకులు ఆత్మహత్య చేసుకోవడం గమనార్హం.

ఐపీఎల్ క్రికెట్, కేపీఎల్ కబడ్డీ, ఫుట్‌బాల్, పేకాట, ఇతర జూద ఆటలపై బెట్టింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అంచనాలు వేస్తూ ఆన్‌లైన్‌లో వేలకు వేలు బెట్టింగ్, జూదం ఆడుతూ ఒకటి, రెండుసార్లు డబ్బులు వచ్చేసరికి పందానికి అలవాటు పడిపోతున్నారు. పోగొట్టుకున్న డబ్బులు మళ్లీ రాబట్టుకోవాలనే ఉద్దేశంతో బెట్టింగ్‌లు కాస్తూ వేలు, లక్షల రూపాయలు కోల్పోతున్నారు. ఈ బెట్టింగ్‌లో డబ్బులు పెట్టేందుకు తెలిసిన వారి వద్ద అప్పులు తీసుకుంటున్నారు. బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకుంటుండడంతో అప్పు ఇచ్చిన వారికి తిరిగి చెల్లించే మార్గంలేక ఆత్మహత్య చేసుకుంటున్నారు.

ఆన్‌లైన్‌లోనే ఆట..

ఇంటర్‌నెట్ సౌకర్యంతో కూడిన స్మార్ట్ ఫోన్, కంప్యూటర్ ఉంటేచాలు ఆన్‌లైన్‌లో జూదం ఆడే వారి కోసం చాలా యాప్‌లు, వెబ్‌సైట్లు అన్ని గ్యాంబ్లింగ్ (జూదం) గేమ్‌లు ఒకే చోట అందుబాటులో లభిస్తున్నాయి. ఈ కంపెనీల వద్ద డబ్బులు చెల్లించి లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ తీసుకుంటే సదరు కంపెనీ లాగ్ ఇన్‌లో ఉన్న ఏ గేమ్ అయినా ఆడేందుకు వీలుంటుంది. ఇందులో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్, కేపీఎల్ కబడ్డీ, పేకాటలో ఎన్ని రకాల ఆటలు ఉన్నాయో అన్ని రకాల ఆటలు, ఆన్‌లైన్ డైస్ గేమ్స్, నంబర్ గేమ్‌లు, లైవ్ క్యాసినో ఆటలు, ఆన్‌లైన్ రౌలెట్, మొబైల్ క్యాసినో గేమ్స్ తదితర రకాల జూద ఆటలు అందుబాటులో ఉన్నాయి. ఐపీఎల్‌లో రెండు టీంలలోంచి క్రీడాకారులను ఎంచుకొని ఒక టీంగా ఏర్పాటు చేసుకొని వారిపై పందెం కాయడం. మ్యాచ్‌లో బ్యాటింగ్ చేస్తున్న బాట్స్‌మెన్ ఎన్ని పరుగులు చేస్తాడు? ఒక ఓవర్‌లో ఎన్ని రన్‌లు వస్తాయి? ఒక బాల్‌కు ఎన్ని పరుగులు వస్తాయనే? అంశాలను అంచనా వేస్తూ యాప్‌లలో పందానికి రెట్టింపు, ఐదురెట్లు, పదిరెట్ల డబ్బులు వరకు ఇస్తామని అప్పటికప్పుడు ప్రకటిస్తుండడంతో వాటిపై బెట్టింగ్ వేస్తున్నారని సమాచారం. ఒకవైపు మ్యాచ్ లైవ్ చూస్తూనే మరోవైపు బెట్టింగ్ యాప్‌లలో క్షణాల వ్యవధిలోనే వేలకు వేలు పందెం కాస్తూ పోగొట్టుకుంటున్నారు. ఈ పందాలు డబ్బుల చెల్లింపులు అంతా ఆన్‌లైన్ ద్వారానే చెల్లింపులు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

అనధికార యాప్‌లలో ఆట...


వాస్తవానికి పందెం కాసే యాప్‌లు, పోర్టల్‌లకు మన ప్రాంతంలో అనుమతులు లేవు. అయితే స్మార్ట్ ఫోన్లలో నిషేధిత యాప్ ఇన్‌స్టాల్ చేసే ముందు లొకేషన్ ఆధారంగా సదరు యాప్ ఇన్‌స్టాల్ కాకుండా నిలిచిపోతుంది. ఈ సమస్యకు విరుగుడుగా లోకేషన్‌తో సంబంధం లేకుండా ఉండే విధంగా ఫోన్లో సెట్ చేసుకొని మరీ యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా కొన్ని యాప్‌లలో బెట్టింగ్ చేసే వారికి రూ.10వేల వరకు లబ్ధి చేకూరితే వాటిని తిరిగి తమ బ్యాంకు ఖాతాలోకి మళ్లించే అవకాశం ఇస్తున్నారు. అంతకంటే ఎక్కువ డబ్బులు బెట్టింగ్‌లో దక్కించుకుంటే వారి అకౌంట్‌ను ఫ్రీజ్ చేసి డబ్బులను డ్రా చేసుకోకుండా నిలిపివేస్తున్నారు. సదరు డబ్బులను మళ్లీ బెట్టింగ్‌లో పెట్టేందుకుమాత్రం అవకాశం ఇస్తున్నారు. ఇలా బెట్టింగ్‌లో గెలుచుకున్న సొమ్మును మళ్లీ బెట్టింగ్‌లో పెట్టి లాక్కునే విధంగా యాప్‌లు మారాయి.

పేకాటకు ప్రత్యామ్నాయంగా ఆన్‌లైన్ బెట్టింగ్...

జిల్లాలోని కేసముద్రంతో పాటు పలు మండలాల్లో పేకాట ఆడే వారిలో అధిక శాతం జనం ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బులు పందెం కాస్తున్నట్లు తెలుస్తోంది. పేకాటకు ప్రత్యామ్నాయంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌కు మరొకరితో అవసరం లేకుండా స్మార్ట్‌ఫోన్ పట్టుకొని ఒంటరిగా కూర్చొని పందెం కాయొచ్చు. ఇలా ఈ ప్రాంతంలో రెండేళ్ల క్రితం ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకొని అప్పులపాలైన ఇద్దరు యువకులు ఆత్మహత్య చేసుకోవడం ఆందోళనకరమైన పరిణామం. మండలంలోని ఒక యువకుడు ఆన్‌లైన్‌లో బెట్టింగ్ చేస్తూ రూ.12లక్షల వరకు పోగొట్టుకున్నాడు. దీంతో ఆ యువకుడు మహబూబాబాద్ సమీపంలో రైలుకిందపడి ఆత్మహత్య చేసుకుంటున్నాడు. మరోవ్యక్తి ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్‌లలో రూ.20లక్షల వరకు పోగొట్టుకున్నాడు. ఈ డబ్బులన్నీ అప్పులు తీసుకువచ్చి పెట్టడంతో అప్పులవాళ్లు అడుగుతుండడంతో వారికి సమాధానం చెప్పలేక, బయటకు చెప్పుకోలేక క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్‌ల వల్ల ఆత్మహత్య చేసుకున్న వారి కుటుంబాలకు పెద్దదిక్కులేకుండా చిన్నాభిన్నమవుతున్నాయి. వీరే కాకుండా కేసముద్రం స్టేషన్‌కు చెందిన ఒక యువకుడు అప్పులు చేసి ఆన్‌లైన్ బెట్టింగ్‌లలో పెట్టి రూ.6 లక్షలు పోగొట్టుకున్నాడు. విషయం తెలుసుకున్న అతని తండ్రి సాగుభూమిని కొంత విక్రయించి ఆ అప్పులను చెల్లించాడు. ఇదే మండలంలో మరో యువకుడు రూ.15 లక్షలు పోగొట్టుకొని అప్పులపాలు కాగా తల్లిదండ్రులు ఆ డబ్బులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. కేసముద్రం ప్రాంతంలోనే పదుల సంఖ్యంలో లక్షల రూపాయలు పోగొట్టుకొని అప్పులపాలైన వారు ఉండడం గమనించదగ్గ విషయం. వీరిలో కొందరు ఇక్కడ ముఖం చూపించలేక ఊరు వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. కుటుంబాలను ఆర్థికంగా అతలాకుతలం చేస్తున్న ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ గేమ్‌లను ప్రభుత్వం నియంత్రించి ఉంటే ఈ ఘోరాలు జరిగేవి కావని బాధితులకు సంబంధించిన వారు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి ఆన్‌లైన్ గ్యాబ్లింగ్ గేమ్‌ల వ్యసనానికి గురికాకుండా చర్యలు తీసుకొని మరికొన్ని కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నం కాకుండా వ్యక్తుల ప్రాణాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

బెట్టింగ్ వ్యసనాలకు దూరంగా ఉండాలి : సుధీర్ రాంనాథ్ కేకన్, జిల్లా ఎస్పీ

జీవితాలను నాశనం చేసే ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యస నానికి యువత దూరంగా ఉండాలి. యువత బెట్టింగ్‌ల ద్వారా డబ్బులు సంపాదించాలనే ఆలోచనను మాను కోవాలి. వీటితో ఆర్థికంగా దెబ్బతిని ప్రాణాల మీదకు తెచ్చుకొని కుటుంబాలు నష్టపోతాయి. ఆన్‌లైన్‌లో జూదం ఆడుతున్న వారిని తల్లిదండ్రులు గమనించి కౌన్సిలింగ్ ఇచ్చి బెట్టింగ్‌ను మాన్పించాలి. ఎవరైనా బెట్టింగ్‌కు పాల్పడే వారు ఉంటే పోలీసు లకు సమాచారం అందించాలి.






# దివ్య.. వలపుల వల

నటిగా, మోడల్ గా టాలీవుడ్, కోలీవుడ్ లో మంచి క్రేజ్ తెచ్చుకుంది హీరోయిన్ దివ్యభారతి. జి.వీ ప్రకాష్ హీరోగా వచ్చిన బ్యాచిలర్ సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు.. అందులో తన అందం, నటనతో సినీ అభిమానులను ఆకట్టుకుంది. తమిళనాడులోని కోయంబత్తూరుకు చెందిన దివ్య.. మొదటి సినిమాలోనే తన రొమాన్స్ తో కుర్రాళ్లకు సెగలు పుట్టించింది. ఇక సినిమాల్లో బిజీగా ఉంటూనే.. అటు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది ఈ ముద్దుగుమ్మ. ఇక సినిమాల విషయానికొస్తే.. చిరంజీవి నటించిన గాడ్ ఫాదర్ సినిమాలో నయనతారకు చెల్లిగానూ తాన్యా కనిపించింది. తాజాగా ఈ బ్యూటీ నటించిన రసవాది సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో మూవీ ప్రమోషన్లలో భాగంగా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తాన్యా.. ప్రతి సినిమా కూడా ఈ అమ్మడికి అంతకు మించి అన్నట్లుగా గుర్తింపు తెచ్చి పెట్టడం ఖాయం అంటూ తమిళ సినీ వర్గాల వారు మరియు మీడియా సర్కిల్స్ వారు మాట్లాడుకుంటున్నారు. హీరోయిన్ గానే కాకుండా దివ్య భారతి సోషల్ మీడియాలో కూడా ఇలాంటి ఫోటోలను షేర్ చేయడం ద్వారా అన్ని భాషల ప్రేక్షకుల్లో కూడా పాపులారిటీని సొంతం చేసుకుంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ కూడా ఈమె ముందు దిగదుడుపే అన్నట్లుగా ఈ అమ్మడి అందాల ఆరబోత ఉంటుంది. తాజాగా నడుము నాభి అందాలను చూపిస్తూ క్లీవేజ్ షో అందాలతో ఫోటోలకు ఫోజ్ ఇచ్చి అందరినీ అలరించింది. నెట్టింట ఈ అమ్మడి ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇంతగా అందాల విందు చేస్తే ముందు ముందు స్టార్ హీరోయిన్ గా వరుస ఆఫర్లు రావడం ఖాయం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.


# ఎంతకాలమైందో



దాదాపు రెండు దశాబ్దాల క్రితం సూపర్ స్టార్ మహేష్ సరసన టక్కరి దొంగ చిత్రంలో నటించింది బిపాసబసు. ఇప్పటి వయసు 46 ఏళ్లు. ఇప్పటికీ నవయవ్వన రూపంతో టీనేజర్ నే తలపిస్తోంది ఈ అందాల నటి. దాదాపు రెండు దశాబ్దాల క్రితం సూపర్ స్టార్ మహేష్ సరసన 'టక్కరి దొంగ' చిత్రంలో నటించింది బిపాసబసు. టోన్డ్ బాడీ, అందమైన కళ్లతో ఈ భామ మాయ చేసింది. అయితే టక్కరిదొంగ పరాజయం బిపాసాను నిరాశపరిచింది.. హీరోయిన్ నటిస్తూనే టీవీ నటుడు కరణ్ సింగ్ గ్రోవర్ ని బిపాసా పెళ్లాడింది. ప్రస్తుతం ఈ జంటకు దేవి అనే కుమార్తె ఉంది.. బిపాసా పెళ్లి తర్వాతా వేడెక్కించే ఫోటోషూట్ల విషయంలో ఎక్కడా తగ్గలేదు. బిప్స్ బీచ్ వెకేషన్స్ లో చెలరేగడం కొత్తేమీ కాదు. తాజాగా అలాంటి ఒక స్పెషల్ ఫోటోషూట్ నుంచి బిపాసా లుక్ ఒకటి అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఇది బీచ్ వెకేషన్.. పూల్ సైడ్ ట్రీట్.. నేను సూర్య రశ్మిని ఎంచుకున్నాను.. నన్ను నేను ప్రేమిస్తున్నాను.. . బిపాసా చాలా వేడిగా ఉందంటూ పలువురు కాంప్లిమెంట్లు ఇచ్చారు.



# ఆరబోత ఆపేదేలే



'బద్రి' చిత్రంతో తెలుగు వారికి సుపరిచితమైన బాలీవుడ్ బ్యూటీ అమీషా పటేల్. తెలుగులో పవన్ కల్యాణ్, మహేష్, బాలకృష్ణలాంటి అగ్ర కథానాయకుల సరసన నటించిన ఈ బ్యూటీ ఆ తర్వాత బాలీవుడ్ కే పరిమితమైన సంగతి తెలిసిందే. హిందీ, మరాఠా చిత్రాల్లో నటిస్తూ బిజీ అయింది అమీషా ఇటీవలే గదర్ 2 (గదర్ సీక్వెల్) ఘనవిజయంతో మరోసారి అమీషా పేరు మార్మోగింది. సన్నీడియోల్ అమీషా పటేల్ జోడీకి కెరీర్ లో మరపురాని అపూర్వ విజయం దక్కింది. ఆ తర్వాత ఎడాపెడా సినిమాలకు సంతకాలు చేసింది అమీషా. మరోవైపు సోషల్ మీడియాల్లోను ఈ బ్యూటీ మరింత స్పీడ్ పెంచింది. తాజాగా అమీషా పటేల్ షేర్ చేసిన స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. ఈ బ్యూటీ సింపుల్ గా ఎల్లో టూపీస్ లో అందాలు ఆరబోసిన తీరు యువతరంలో హాట్ టాపిక్ గా మారింది. అమీషా లేటు వయసులో ఘాటు అందాలు ఎర వేస్తోంది!! అంటూ ఘాటైన కామెంట్లు చేస్తున్నారు నెటిజనం. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది.

# 40 ఏళ్ల.. రామ చిలక

మిగిలిన రంగాలతో పోలిస్తే సినిమాల్లో ఎక్కువ కాలం ప్రభావాన్ని చూపించడం చాలా కష్టం అనే చెప్పాలి. అందులోనూ హీరోయిన్లుగా వచ్చిన వాళ్లు తక్కువ సమయంలోనే ఫేడౌట్ అయిపోతుంటారు. అలాంటి సుదీర్ఘ కాలంగా తనదైన రీతిలో ప్రేక్షకులను అలరిస్తూ.. స్టార్‌గా హవాను చూపిస్తోంది సొట్టబుగ్గల సుందరి శ్రీయ సరన్. శ్రీయ 'సంతోషం' అనే మూవీతో కెరీర్‌లో ఫస్ట్ బ్రేక్‌ను సొంతం చేసుకుంది. అప్పటి నుంచి ఏమాత్రం తగ్గని ఈ సుందరాంగి.. వరుస పెట్టి సినిమాలు చేస్తూ హవా చూపింది. శ్రియను ఇప్పటి వరకు ఎన్నో అందాల ఆరబోత ఫోటోల్లో చూశాం. కానీ ఇంతటి ఆకర్షణీయమైన ఫోటో మాత్రం వాటిల్లో ఏది లేదు. గ్రీన్ డ్రెస్ లో థైస్ అందాలను చూపిస్తూ శ్రియ చేసిన ఈ షో కు ఎంతటి వారు అయినా ఫిదా అవ్వాల్సిందే అనడంలో సందేహం లేదు. చూపు తిప్పుకోనివ్వకుండా చేసే ముద్దుగుమ్మ అందాల శ్రియ ఫోజ్ కు అలా చూస్తూ ఉండి పోవాల్సిందే. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ మరోసారి నిరూపితం అయ్యింది. ఆకట్టుకునే అందం తో పాటు కవ్వించే చూపులు ఈ అమ్మడి సొంతం. హంస మాదిరిగా అందాల ఆరబోత చేయడంతో పాటు, ఆకట్టుకునే అందాల ఫోజ్ లతో ఫోటోలకు ఫోజ్ ఇవ్వడం వల్లే నాలుగు పదుల వయసు దాటినా, సినిమాల్లో ఎక్కువ ఆఫర్లు రాకున్నా కూడా శ్రియా ఇంకా స్టార్ గానే వెలుగు వెలుగుతోంది. సౌత్ తో పాటు బాలీవుడ్ లో కూడా ఈ అమ్మడు మెల్ల మెల్లగా సినిమాలు చేస్తూ ఉంది. అయితే ఆశించిన స్థాయిలో ఈ అమ్మడికి పెద్ద సినిమాల్లో ఫుల్ లెంగ్త్ రోల్స్ రావడం లేదు. వయసు పెరిగిన కారణంగా శ్రియ సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టాలని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. అలా మాట్లాడిన వారికి ఈ ఫోటోలు సమాధానం.

# డెనిమ్‌లో రాగిణి



రాగిణి ద్వివేది 'ఫెమినా మిస్ ఇండియా' ర్యాంప్ నుండి కన్నడ చిత్ర పరిశ్రమలో ప్రవేశించిన బ్యూటీ. మిరుమిట్లు గొలిపే లైట్నింగ్ కాంతుల నడుమ మోడల్ గా రాణించి, అటుపైన నటిగా కెరీర్ ని ప్రారంభించింది. ఈ ప్రయాణం తన ప్రతిభకు, పట్టుదలకు, అభిరుచికి నిదర్శనం. మోడల్‌గా కెరీర్ ప్రారంభించి, లాక్మే ఫ్యాషన్ వీక్, శ్రీలంక ఫ్యాషన్ వీక్ వంటి ప్రతిష్టాత్మక ఈవెంట్లలో షైన్ అయిన రాగిణి వేగంగా ఫ్యాషన్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసింది. రోహిత్ బాల్, తరుణ్ తహిలియాని, సభ్యసాచి ముఖర్జీ వంటి ప్రఖ్యాత డిజైనర్లతో తన అనుబంధం స్టైల్ ఐకాన్ హోదాను మరింత పటిష్టం చేసింది. నటిగా విలక్షణత గ్లామర్ కోణం రాగిణిని స్టార్‌డమ్ దిశగా నడిపించాయి. ఫెమినా మిస్ ఇండియాలో పాల్గొని విజయం సాధించిన తర్వాత, మిస్ బ్యూటిఫుల్ హెయిర్ బిరుదును పొందింది. తాజాగా పాపులర్ కన్నడ మ్యాగజైన్ 'చిత్రసంతే' మ్యాగజైన్ 125వ ప్రత్యేక కవర్ షూట్ పై మెరిసింది. ఏస్ ఫోటోగ్రాఫర్ కిరణ్ వెంకటరమణప్ప ఈ ఫోటోషూట్ సూత్రధారి అని రాగిణి తెలిపారు. బ్లాక్ కలర్ డెనిమ్ నిక్కరు ధరించిన రాగిణి .. కాంబినేషన్ స్కార్ఫ్ టాప్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. రాగిణి డేర్ డెవిల్ బోల్డ్ ఫోటోషూట్లకు మారుపేరు. అలాంటి మరో హాట్ ఫోటోషూట్ ఇది.